నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

ఏ యాదవ్‌నైనా ఎదగనిచ్చావా..?

- నియోజకవర్గంలో యాదవుల రాజకీయ ఎదుగుదలకు ఈటల అడ్డుకట్ట
- గురువారం రాత్రి ఉద్యమకారుడు రవియాదవ్‌పై దాడికి యత్నం..?
- ఈటెల కంటే ముందునుంచి జెండా మోసిన రవియాదవ్
- కుతంత్రాలతో ఎవరినీ ఎదగనీయలేదు...పదవులు రానీయ్యలేదు...
- ఉద్యమంలో ఆస్థులమ్ముకున్న వారికి కూడా నాలుగు పనులివ్వలే..!

రేపటి మీ నేటిధాత్రి దినపత్రికలో

వరంగల్ శుక్రవారం 08-10-2021 సంపుటి : 17 సంచిక : 159 పేజీలు : 04 రూ॥ 3.00

పర్యావరణహితమే లక్ష్యం

రాష్ట్రంలో కాలుష్య నియంత్రణకు చర్యలు

- గతేడాది అక్టోబర్‌లోనే ఎలక్ట్రిక్ వాహనాల విధానం
- వినియోగదారులకు ప్రత్యేక ప్రోత్సహకాలు
- ఎలక్ట్రిక్‌రంగంలో రూ.5,600 కోట్ల పెట్టుబడులు
- మండలిలో రాష్ట్ర ఐటి, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్

హైదరాబాద్ , నేటిధాత్రి: పర్యావరణ హితమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోందని.. రాష్ట్రంలో కాలుష్య నియంత్రణకు అనేక చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. శాసన మండలిలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ అడిగిన ప్రశ్నకు కేటీఆర్ సమాధానం ఇచ్చారు. గత ఏడాది అక్టోబరులోనే ఎలక్ట్రానిక్ వాహనాల విధానం తీసుకొచ్చామని.. తయారీదారులతోపాటు వినియోగదారులనూ ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. పరిశోధన, అభివృద్ధి, నవీకరణలను ప్రోత్సహించేందుకు వీలుగా తయారీదారులకు ఎస్‌జీఎస్టీ తిరిగి ఇవ్వడం, విద్యుత్తు, వడ్డీ, రవాణా తదితర అంశాల్లో రాయితీలు, ప్రోత్సాహకాలను ఇస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రిక్ వాహన వినియోగదారులకు రహదారి పన్నుతో పాటు వాహన రిజిస్ట్రేషన్ ఫీజులో మినహాయింపు ఇస్తున్నట్లు వివరించారు.

హరితహారం కార్యక్రమాన్ని చేపట్టడం వల్ల రాష్ట్రంలో 23 శాతంగా ఉన్న పచ్చదనం 28 శాతానికి పెరిగినట్లు కేంద్ర ప్రభుత్వమే వెల్లడించినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. వాహన కాలుష్యాన్ని తగ్గించే ప్రక్రియలో భాగంగా ఎలక్ట్రిక్ వెహికల్ అండ్ స్టోరేజీ పాయింట్ విధానాన్ని తీసుకొచ్చామన్నారు. రంగారెడ్డి జిల్లా చందనపల్లి, మహబూబ్‌నగర్ జిల్లా దివిటి పల్లిలో రెండు చోట్ల క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జహీరాబాద్‌లో ఉన్న క్లస్టర్‌లో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు ఓ కంపెనీ ముందుకు వచ్చినట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలోనూ రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల రంగానికి సంబంధించి రూ.5,600 కోట్ల పెట్టుబడులు ఆకర్షించామన్నారు. తద్వారా 8,300 ఉద్యోగాలు ప్రత్యక్షంగా, ఇంతకంటే రెట్టింపు పరోక్షంగా ఉపాధి లభిస్తాయన్నారు.

స్వేచ్ఛపై పోరాటానికి శాంతి నోబెల్

ఇద్దరు జర్నలిస్టులను వరించిన నోబెల్ బహుమతి



డెస్క్,నేటిధాత్రి: ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి పురస్కారం ఇద్దరిని వరించింది. ప్రజాస్వామ్యానికి మూలమైన భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ పరిరక్షణ కోసం చేసిన కృషికి గానూ జర్నలిస్టులు మరియా రెసా(ఫిలిప్పీన్స్), దిమిత్రి మురాటోవ (రష్యా)లకు ఈ పురస్కారాన్ని అందజేస్తున్నట్లు నోబెల్ కమిటీ ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం, మీడియా స్వేచ్ఛ తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న సమయంలో భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం వీరు ధైర్యంగా పోరాడుతున్నారని కమిటీ ఈ సందర్భంగా ప్రశంసించింది.

ఫిలిప్పీన్స్‌కు చెందిన ప్రముఖ జర్నలిస్టు మరియా రెసా.. తమ దేశంలో నానాటికీ పెరుగుతున్న అధికార దుర్వినియోగం, హింసను తన కలంతో ప్రపంచానికి తెలియజేశారు. ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం కోసం 2012లో ఆమె 'రాప్లర్' పేరుతో ఓ డిజిటల్ మీడియా కంపెనీని స్థాపించారు. ఓ జర్నలిస్టుగా, రాప్లర్ సీఈవోగా రెసా.. ఎన్నో సంచలనాత్మక కథనాలను ధైర్యంగా ప్రచురించారు. అధికార పరంగా ఒత్తిళ్లు ఎదుర్కొంటూనే.. భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం పోరాడుతూ వస్తున్నారు.

ఇక రష్యాకు చెందిన జర్నలిస్టు దిమిత్రి మురాటోవ్ మీడియా స్వేచ్ఛ కోసం దశాబ్దాలుగా పోరాటం సాగిస్తున్నారు. రష్యాకు చెందిన ప్రముఖ వార్తా పత్రిక నొవాజా గజెటా వ్యవస్థాపకుల్లో ఈయన కూడా ఒకరు. 24 ఏళ్ల పాటు ఆ పత్రిక ఎడిటర్‌గా చేశారు. ఈ పత్రికను ప్రారంభించినప్పటి నుంచి తమ దేశంలో పేరుకుపోయిన అవినీతి, విధానపరమైన హింస, చట్ట వ్యతిరేక అరెస్టులు, ఎన్నికల్లో మోసాలు వంటి ఎన్నో సంచలనాత్మక కథనాలు ప్రచురించారు. దీంతో ఎన్నోసార్లు ఈ పత్రికకు బెదిరింపులు వచ్చాయి. ఇప్పటివరకూ ఈ సంస్థకు చెందిన ఆరుగురు జర్నలిస్టులు హత్యకు గురయ్యారు. అయినప్పటికీ మురాటోవ్ వెనుకడుగు వేయకుండా తమ సిద్ధాంతాలను పాటిస్తూ వస్తున్నారు.

యూపీ ప్రభుత్వ తీరుపై సుప్రీం ఆగ్రహం

- లఖీంపూర్ ఘటనపై నిందుతులకు ఎందుకు ఆరెస్ట్ చేయలేదు
- ప్రభుత్వ చర్యలపై కోర్టు తీవ్ర ఆసంతృప్తి
- దసరా తర్వాత తదుపరి విచారణ

దిల్లీ , నేటిధాత్రి : ఉత్తరప్రదేశ్‌లోని లఖింపుర్ ఖేరిలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై సుప్రంకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. ఈ ఘటనలో యూపీ ప్రభుత్వం చేపట్టిన చర్యలపై న్యాయస్థానం ఈ సందర్భంగా అసంతృప్తి వ్యక్తం చేసింది. నిందితులను ఇంకా ఎందుకు అరెస్టు చేయలేదని ఆగ్రహించింది. దీనిపై దసరా తర్వాత తదుపరి విచారణ చేపడతామని వెల్లడించింది.

లఖింపుర్ ఖేరి ఉద్రిక్తతల్లో నలుగురు రైతులు సహా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయిన ఉదంతంపై ఉన్నతస్థాయి న్యాయ విచారణ జరపాలంటూ ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన శివకుమార్ త్రిపాఠి, సీఎస్ పాండా అనే న్యాయవాదులు సీజేఐకి లేఖలు రాశారు. వీటిపై నిన్న విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి. రమణ నేతృత్వంలోని ధర్మాసనం.. లఖింపుర్ ఘటనపై తీసుకున్న చర్యలను వివరిస్తూ స్థాయీ నివేదిక సమర్పించాలని యూపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు యూపీ సర్కారు నేడు ఆ నివేదికను సమర్పించింది.

అయితే ఈ ఘటనలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన చర్యలపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ ఇంకా ఎందుకు అరెస్టు చేయలేదు? అని ప్రశ్నించింది. దేశంలో జరుగుతున్న ఇతర హత్య కేసుల్లో నిందితులపై కూడా ఇలాంటి చర్యలే తీసుకుంటారా? అని ఆగ్రహించింది. యూపీ ప్రభుత్వం చర్యలు కేవలం మాటల్లోనే అని, దీని ద్వారా సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు? అని నిలదీసింది. సిట్‌లో ఉన్నవారంతా స్థానిక అధికారులే అని, అలాంటప్పుడు కేసు పురోగతి ఎలా ఉంటుందో అర్థమవుతోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. చేతులు ముడుచుకు కూర్చుంటామంటే కుదరదని, దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నట్లు తెలిపింది.

సునిశిత పరిస్థితి దృష్ట్యా ప్రస్తుతం ఎలాంటి వ్యాఖ్యలు చేయట్లేదని, దీనిపై అక్టోబరు 20న తదుపరి విచారణ చేడతామని ధర్మాసనం వెల్లడించింది. మరో దర్యాప్తు సంస్థ చేత దర్యాప్తు జరిపించాలా లేదా అన్నదానిపై కూడా నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. అప్పటిదాకా ఈ ఘటనలో సాక్ష్యాలను భద్రంగా ఉంచాలని.. యూపీ డీజీపీకి తమ మాటగా చెప్పాలని ఆ రాష్ట్రం తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేకు సూచించింది.

ముగిసిన నామినేషన్ల పర్వం

- ఉపసంహారణలపై గురి పెట్టే అవకాశం
- ఎఫ్ఏల నామినేషనన్లకు నిబంధనల గండం
- నామొనేషన్లు దాఖలు చేసిన ముడూ ప్రధాన పార్టీ అభ్యర్థులు

రిటర్నింగ్ అధికారి
Returning Officer

నామినేషన్ వేస్తున్న తెరాస అభ్యర్థి గెల్లు శ్రీనివాస్‌యాదవ్

రిటర్నింగ్ అధికారి
Returning Officer

నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి బల్మూరి వెంకట్

రిటర్నింగ్ అధికారి
Returning Officer

నామినేషన్ వేస్తున్న భాజపా అభ్యర్థి ఈటల రాజేందర్

బ్యూరో ,నేటిధాత్రి: హుజూరాబాద్ నియోజకవర్గ ఉపఎన్నిక నామినేషన్ల గడువు ఇవాళ్టితో ముగిసింది. ఉపఎన్నిక నామినేషన్ల దాఖలుకు నేడే చివరి రోజు కావడంతో హుజూరాబాద్‌లో కోలాహలం నెలకొంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు చివరి రోజు నామినేషన్లు దాఖలు చేశారు. తెరాస అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ అభ్యర్థి బల్మూరి వెంకట్ , భాజపా అభ్యర్థిగా ఈటల రాజేందర్ వేర్వేరుగా తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. తెరాస అభ్యర్థి శ్రీనివాస్‌యాదవ్ వెంట మంత్రి హరీశ్‌రావు, ఆ పార్టీ నేత కౌశిక్ రెడ్డి ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థి బల్మూరి వెంకట్‌తో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ వచ్చారు. భాజపా అభ్యర్థి ఈటల రాజేందర్ వెంట కేంద్రమంత్రి జీ . కిషన్‌రెడ్డి , రాష్ట్ర భాజపా అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌లు ఉన్నారు.కాగా ఈనెల 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు. ఈనెల 30న హుజూరాబాద్ ఉప ఎన్నికకు పోలింగ్ జరగనుంది. నవంబరు 2న ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు ఉంటుంది. నామినేషన్ వేసేందుకు ఉపాధిహామీ పథకం క్షేత్రసహాయకులు భారీగా తరలివచ్చినప్పటికీ నిబంధనల ప్రకారం వారిని అనుమతించలేదు.

ఇండ్లు లేని వారికి రూ.5 లక్షలు

- సమగ్ర సర్వేలో ఇండ్ల కోసం 26,31,739 దరఖాస్తులు
- ఇప్పటికే 2.91 లక్షల డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు
- అసెంబ్లీలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

హైదరాబాద్ ,నేటిధాత్రి : డబుల్ బెడ్ రూం ఇండ్లపై మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ఇండ్ల స్థలం ఉండి ఇల్లు లేని వారికి త్వరలోనే ఇల్లు నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇచ్చేలా పథకం ప్రారంభిస్తామని ప్రకటించారు. సమగ్ర సర్వేలో ఇండ్ల కోసం 26,31,739 దరఖాస్తుల రాగా.. ఇప్పటి వరకు 2.91 లక్షల డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. ఇందులో 2.27,000 ఇండ్లు ప్రారంభించి.. 1,03,000 పూర్తి చేశామన్నారు. 70 వేల ఇండ్ల పనులు 90 శాతం పూర్తి అయినట్లు చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం విషయంలో కొందరు అబద్ధాలు.. అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి వేముల ఆగ్రహం వ్యక్తం చేశారు

లకీంపూర్ తరహా ఘటన

- హరియాణాలో ఆందోళన చేస్తున్న రైతులపైకి దూసుకెళ్లిన భాజపా ఎంపీ వాహనం
- ఘటనలో గాయపడిన రైతు
- ఎంపీ తీరుపై మండిపడుతున్న రైతులు

చండీగఢ్ , నేటిధాత్రి : హరియాణాలోని నారాయణ్‌గఢ్‌లో లఖింపుర్ ఖేరి తరహా ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. కేంద్రం తీసుకుచ్చిన వ్యవసాయ చట్టాలకు నిరసనగా ఆందోళన చేపడుతోన్న రైతులను ఢీ కొడుతూ భాజపా ఎంపీ నాయబ్ సైనీ కాన్వాయ్ వాహనం దూసుకెళ్లినట్లు నిరసనకారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఒక వ్యక్తికి గాయాలైనట్లు తెలిపారు. గాయపడిన వ్యక్తిని అంబాలాలోని నారాయణ్ గఢ్‌లోని ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు చెప్పారు. గురువారం ఉదయం సైనీ భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి నాయబ్ సైనీతో పాటు హరియాణా గనుల శాఖ మంత్రి మూల్ చంద్ శర్మ, ఇతర నేతలు హాజరయ్యారు. భాజపా నేతలు వచ్చారన్న విషయం తెలుసుకున్న రైతన్నలు సైనీ భవన్ బయట గుమిగూడి నిరసన తెలిపారు. మరోపక్క కార్యక్రమం పూర్తి కావడంతో నేతలు అక్కడి నుంచి వెళ్తున్న క్రమంలో ఒక వాహనం నిరసనకారులను ఢీ కొట్టినట్లు వారు తెలిపారు. అది భాజపా ఎంపీ నాయబ్ సైనీ వాహనంగా వారు చెప్తున్నారు. ఈ ఘటనలో ఒక రైతుకు గాయాలైనట్లు వెల్లడించారు. కాగా, దీనికి సంబంధించిన వీడియో నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది.

ఉత్తర్‌ప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన లఖింపుర్ ఖేరి ఘటన మరువకముందే తాజా ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. కొద్ది రోజుల క్రితం రైతు చట్టాలకు వ్యతిరేకంగా లఖింపుర్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతోన్న రైతులపై కొన్ని వాహనాలు దూసుకెళ్లాయి. దాంతో నలుగురు రైతులతో సహా ఎనిమిది మంది మృతి చెందారు. ఈ ఘటనకు కారణమైన నిందితుల్లో కేంద్రమంత్రి తనయుడు కూడా ఉన్నాడని తెలియడంతో అది కాస్తా దేశవ్యాప్తంగా సంచలనం అయింది. హత్యారోపణలు ఎదుర్కొంటోన్న ఆయన్ను పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నారు

అభివృద్ధి చేసే వారికే ఓటు

మా ఎన్నికలపై స్పందించిన సినీ నటి, ఎమ్మెల్యే రోజా

హైదరాబాద్,నేటిధాత్రి: ఈసారి జరగబోయే మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్(మా) ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయని సినీ నటి, ఎమ్మెల్యే రోజా అన్నారు. శుక్రవారం ఉదయం ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె 'మా' ఎన్నికలపై స్పందించారు. 'మా' ఎన్నికలు ఇప్పుడు అంతటా చర్చనీయాంశంగా మారాయని అన్నారు. అంతేకాకుండా తాను ఎవరికి ఓటు వేయనున్నారనే విషయంపై స్పందించారు. "ఈసారి 'మా' ఎన్నికలు ఎంతో హెూరాహెూరీగా సాగుతున్నాయి. సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయి. లోకల్, నాన్ లోకల్ వివాదం గురించి నేను ఏం మాట్లాడాలనుకోవడం లేదు. రెండు ప్యానెల్స్ మేనిఫెస్టోలు చూశాను. అభివృద్ధి చేసే ప్యానెల్‌కే నా ఓటు వేస్తాను" అని రోజా తెలిపారు. అక్టోబర్ 10న జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో 'మా' ఎన్నికలు జరగనున్నాయి. ఈ సారి ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం ప్రకాశ్‌రాజ్, మంచు విష్ణు హెూరాహెూరీగా తలపడుతున్నారు. ఈ క్రమంలోనే ఎన్నికల్లో విజయం సాధించేందుకు అటు ప్రకాశ్‌రాజ్.. ఇటు మంచు విష్ణు ప్రచారంలో జోరుగా పాల్గొంటున్నారు.

నేటిధాత్రి

డబుల్ రోడ్డు పనులు ప్రారంభం

చిట్యాల,నేటిధాత్రిజయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నుండి మొగుళ్లపల్లి వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనులు నిర్మాణంలో నాణ్యత పాటించలేదని పనులు ప్రారంభించడం లేదని ఈ డబుల్ రోడ్డు పనులు చూడండి, క్యూరింగ్ లేదు రోలింగ్ లేదు, ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్లు పర్యవేక్షణ లోపం ఆర్ అండ్ బి అధికారుల జాడ లేదు, అని ఈనెల 3న నేటిదాత్రి దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు గురువారం పనులు ప్రారంభించారు, చిట్యాల నుండి మొగుళ్ల పెల్లి వరకు నిర్మిస్తున్న డబల్ రోడ్డు పనుల లో నాణ్యత పాటించాలని మండల ప్రజలు కోరుతున్నారు ఎట్టకేలకు పనులు ప్రారంభించడంతొ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు నేటిదాత్రి లో వచ్చిన కథనానికి స్పందించి న అధికారులకు నేటిదాత్రి దిన పత్రిక కు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు, ఏది ఏమైనా రెండు మండల ప్రజలకు సౌకర్యవంతమైన మరియు నాణ్యతతో కూడిన రోడ్డును తొందరగా పూర్తి చేయాలని రెండు మండల ప్రజలు కోరుకుంటున్నారు.

వెంకట్ గెలుపుకు కృషి చేయాలి

ఎల్కతుర్తి నేటిధాత్రి:ఎల్కతుర్తి మండల కేంద్రంలో టీపీసీసీ కార్యదర్శి, హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మ శ్రీరామ్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాల నుండి వివిధ పార్టీల వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీరామ్ గ మాట్లాడుతూ రాబో యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవ్వడం ఖాయమన్నారు. మోదీ ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, రైతులను తొక్కించి చంపుతుంది అని కేసీఆర్ పాలన నిరంకుశపాలనాను ఒక నియంతగా ప్రజలను మభ్యపెడుతు న్నారు. హుజురాబాద్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బల్మూరి వెంకట్ గెలుపుకు ప్రతియొక్క కార్యకర్త శ్రమించి పని చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి గొడిశాల.శివగౌడ్, ఎల్కతుర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్రె మహేం దర్, బొల్లేపోగు రమేష్ బాబు,పాక రమేష్, గొడిశాల వవినయ్ గౌడ్, గొడిశాల నరేష్, కొత్తగా చేరిన వారిలో పిన్నిటి సుష్మా సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పోటీల్లో మొదటి విజేతగా సృజన

చెన్నారావుపేట–నేటిధాత్రి:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నారావుపేటలో చదువుతున్న కట్టురి సృజన పాఖాల ఫారెస్టు డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అడవుల సంరక్షణ మన బాధ్యత అనే అంశంపై నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో మొదటి బహుమతి పొందినారు సిడబ్ల్యూ (ముగా)అమ్మాయి సృజనకు ఖానాపూర్ ఒడి సీఎం ఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ ఎంపీపీ వేములపెల్లి ప్రకాష్ రావు సర్పంచ్ గొర్రె కవిత ఫారెస్టు అధికారి దారవత్ వీరాసింగ్ ల చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీడబ్లు (ముగా) అమ్మాయి అయిన ఉత్తమ ప్రతిభ కనపర్చడం అభినంద నీయమని అన్నారు పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు అంగవైకల్యానికి ఏది అడ్డుకదూ అని నిరూపించిన అమ్మాయిని సృజన ను అభినందించారు ఈ సందర్భంగా సీడబ్లు ఐఆర్ టి, టిచ్చర్స్ వరికొలు శ్రీనివాస్ రాజేష్ లు సృజన ను అభినందించారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి రమేష్ ఫారెస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నిర్మాణం పనుల ప్రారంభం

నెక్కొండ, నేటిధాత్రి: మేజర్ గ్రామ పంచాయతీ నెక్కొండ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ లోని ప్రతి ఒక్క వార్డు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కరోనా కష్టకాలంలో కూడా ప్రజల ఆరోగ్యాలతో దృశ్య ఆర్థిక సహాయాలు నిర్వహించుకుంటూ ప్రజా సమస్యలను విను వెంటనే తీర్చుకుంటూ నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ ప్రజల ఆదరాభిమానాల ను పొందుతున్న సర్పంచ్ యమునా రంజిత్ రెడ్డి రెండవ వార్డు లో సి సి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ పంచాయతీ నిధులతో రెండు లక్షల వ్యయంతో నూతన రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యమునా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ని గ్రామ పంచాయతీ అభివృద్ధి చేపట్టాలనే సంకల్పంతోనే తనను గెలిపించినందుకు అభివృద్ధే ప్రధాన ఎజెండాగా భావించి గ్రామపంచాయతీ లోని అన్ని రోడ్ల నిర్మాణ పనులను డ్రైనేజ్ కాల్వలను నిర్మాణం చేస్తున్నామని సర్పంచ్ యమున రంజిత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కరిష్మా, ఉప సర్పంచ్ వీరభద్రం, వార్డు సభ్యులు సింగం ప్రశాంత్, దిలీప్, రాము, కాంగ్రెస్ నాయకులు పెండ్యాల హరిప్రసాద్, సుధాకర్ రెడ్డి, కుసుమ చెన్నకేశవులు ,బండి శివకుమార్, బోడ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన సదస్సు

వీణవంక నేటిధాత్రి :వీణవంక నేటిదాత్రి వీణవంక మండలంచల్లూరు గ్రామం లోని ఉప ఎన్నికలలో భాగంగా ఈవీఎం–వివి పాట్ఓటు హక్కు వినియోగం పైన అవగాహన సదస్సును ఏర్పాటుచేసి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీకాంత్,శ్రావణ్ వీఆర్ఏ గడ్డం వర్ష పోలీస్ కానిస్టేబుల్ ఓదెలు,సర్పంచ్ పొదిల జ్యోతి రమేష్ మాజీ సర్పంచ్ జక్క నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల సమస్యను పరిష్కరించాలి

భూపాలపల్లి నేటిధాత్రి:అసెంబ్లీలో జరుగుతున్న వర్షాకాల ం సమావేశంలో భూపాలపల్లి శాస నసభ సభ్యులు గండ్ర వెంక టరమణారెడ్డి మాట్లా డుతూ. భూపాలపల్లిలో చిరు వ్యాపారస్తులు వ్యాపారం చేసుకో వడం కొరకు అటవీ శాఖ కార్యాల యం పక్కన గలప్రభుత్వ భూమిని వారికి కేటాయించడం జరిగింది, అక్కడ కొంత పని జరిగిన తరువాత కొంత మంది వ్యక్తులు కోర్టు కి వెళ్ళడం జరిగింది.కోర్టు కూడా కాంప్రమైజ్ చేసి వ్యాపార స్తులకు బాసటగా నిలిచింది.ఈ తరు ణంలో ఫారెస్ట్ అధికారులకు, జిల్లా కలెక్టర్ కూడా చెప్పడం జరిగింది.కానీ అటవీ శాఖ అధికా రులు మాత్రం ఇందుకు సహ కరిం చడం లేదు,ఆ భూమి ఫారెస్ట్ రేంజ్ లో ఉంది అంటూ మొండికేస్తు న్నారు.కాబట్టి తమరి ద్వారా మంత్రి ని కోరేది ఏంటంటే 50 మంది చిన్న వ్యాపారస్తులకు మేలు జరుగుతుంది. కాబట్టి ఫారెస్ట్,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము లో ఒక్క భాగమే కాబట్టి ఫారెస్ట్ అధికారులు ఇందుకు సహకరించి చిరు వ్యాపారస్తుల కు బాసటగా నిలవాలని కోరారు.ఇందుకు మంత్రి స్పందిస్తూ శాసన సభ్యులు చెప్పిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవడం జరిగింది, తప్పకుండా ముఖ్యమంత్రికి ఈ విషయాన్ని తెలియచేస్తామన్నారు.

వాడీవేడిగా సాగిన సర్వసభ్య సమావేశం

ధర్మసాగర్, నేటిధాత్రి:ధర్మసాగర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నిమ్మ కవితారెడ్డి, ఎంపీడీవో జవహర్ రెడ్డిల అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం వాడీ వేడిగా కొనసాగింది. గత సమావేశంలో అధికారుల దృష్టి కి తీసుకువచ్చిన సమస్యలను నేటికి పరిష్కరించకపోవడంపై పలు గ్రామాల ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా శాఖలకు చెందిన అధికారులు తమ ఎజెండా అంశాలను చదివి వినిపించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీపీ నిమ్మ కవితారెడ్డి మాట్లాడుతూ రెవెన్యూశాఖ అధికారులను అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలతో పాటు, మహిళ కమ్యూనిటీ భవనాల నిర్మాణానికై ప్రభుత్వ భూమిని సర్వే చేసి ఇవ్వాలని గతంలో ఆదేశించగా నేటికి అప్పగించకపోవడంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సర్వేను వేగవంతం చేసి భూమిని అప్పగించి భవనాల నిర్మాణానికి సహకరించాలని ఆదేశించారు. సర్వసభ్య సమావేశానికి పది రోజుల ముందే ఆయా శాఖల నివేదికలను ప్రజా ప్రతినిధులకు అందించాలని, కొన్ని శాఖల అధికారులు నివేదికను అందించడంలో నిర్లక్ష్యం ను కనబరుస్తున్నారని, ఇది సరైంది కాదని, ఇది తిరిగి పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులను ఎంపీపీ ఆదేశించారు. అంతకు పూర్వం పశు వైద్యులు డా.భూమయ్య తన నివేదికను చదివి వినిపిస్తుండగా ఎంపీటీసీ రొండి రాజు యాదవ్ జోక్యం చేసుకొని ధర్మసాగర్ మండలంలో ఎక్కువ మంది గొర్ల మీద ఆధారపడి జీవిస్తున్నారని, ప్రభుత్వం తరపున వారికి అందాల్సిన మందులు సక్రమంగా అందకుండా పక్కదారి పడుతున్నాయని ఆగ్రహంను వ్యక్తం చేశారు. గొర్లు, బర్లు కోసం ఇప్పటి వరకు ఎంతమంది డీడీలను చెల్లించారో, ఎంతమంది లబ్ధిదారులకు అందించడం జరిగిందో పూర్తి సమాచారాన్ని అందించాలని రొండి రాజు యాదవ్ కోరారు. ఎంపీడీవో జవహర్ రెడ్డి మాట్లాడుతూ కరోనా మూడో వేవ్ వచ్చే అవకాశాలు ఉన్నందున ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు తమ తమ గ్రామాల ప్రజలకు అవగాహనను కల్పించి 100 శాతం వ్యాక్సినేషన్ పూర్తయ్యేలా చర్యలను తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ పిట్టల శ్రీలత, వైస్ ఎంపీపీ బండారి రవిందర్, వరంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరంచంద్, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు సోమిరెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

పనులపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్

పర్వతగిరి నేటిధాత్రి:వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండల ప్రజా పరిషద్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు మరియు ఉపాధి హామీ సిబ్బందికి పల్లె ప్రగతి పనులపై సమీక్ష నిర్వహించిన అడిషనల్ కలెక్టర్ హరిసింగ్ డిపిఓ ప్రభాకర్ ,ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్ ,ఎంపీఓ మధుసూదన్ , ఏపీఓ సుశీల్ కుమార్ ,పంచాయతీ కార్యద ర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

భూమి పూజ చేసిన బద్దు నాయక్

చెన్నారావుపేట–నేటిధాత్రి: మండలలోని చెరువు కోమ్ముతండ గ్రామ పంచాయతీ కి బాలావికాస్ వారి సహకారం తో వాటర్ ప్లాంట్ అందజేశారు వాటర్ ప్లాంట్ కు మండల టిఆర్ ఎస్ నాయకుడు బోడ బద్దు నాయక్ భూమి పూజ చేసినారుఈ సందర్భంగా బద్దు నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మంచి నీరు అందించాలనే ఉద్దేశ్యంతో బాల వికాస్ వారితో మాట్లాడి వాటర్ ప్లాంట్ మంజూరి చేయడం జరిగిందని ఆయన తెలిపారు బద్దు నాయక్ కు బాల వికాస్ సభ్యులకు తండా వాసులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు బోడ దంజ్య, భూక్య ఉంల్లా, స్వామి, రవి, బాలు, రవినాయక్, నర్సు, లాచ్చీరాం, బోడ సాగర్ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు

గ్రామ అధ్యక్షుడిగా నరేందర్ ఎన్నిక

చెన్నారావుపేట–నేటిధాత్రి:పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన కుసుమ నరేందర్ ను ఉపాధ్యక్షులుగా నర్సయ్య ప్రధాన కార్యదర్శిగా ములుక సాంబయ్య కార్యదర్శి ములుక ఐలయ్య ఆర్థిక కార్యదర్శి పర్షి కుమారస్వామి లను రాష్ట్ర బాద్యులు నర్సంపేట పద్మశాలి సంఘం అధ్యక్షుడు కుసుమ భద్రయ్య మండల ప్రదాన కార్యదర్శి ఈగ సత్యనారాయణ కందగట్ల సాంబయ్య ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షుడు కుసుమ నరేందర్ మాట్లాడుతూ నాయొక్కకుల సంఘానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలపై స్పందిస్తూ ఉంటును అలాగే నా మీద నమ్మకంతో నాయొక్క ఎన్నికకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు నర్సిహారాములు కుసుమ సురేందర్ నల్ల అశోక్ అందే సమ్మయ్య సిద్ధ సుమన్ కందగట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

మృతురాలి కుటుంబానికి అర్ధిక సహాయం

నర్సంపేట, నేటిధాత్రి : మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన లెంకల స్వర్ణలత కరోనా వ్యాధితో మరణించింది.మృతురాలు స్వర్ణలతకు ముగ్గురు ఆడ పిల్లలు 5 సంవత్సరాలు లోపు ఉండగా వారి కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేసి చిన్నారులకు చేయూతనివ్వాలని నేటిధాత్రి దినపత్రిక వరుస కథనాలు ప్రచురించగా తెలంగాణ రాష్ట్ర పెఠిక కుల బంధువులందరి సహకారాలతో బాధ్యులు శ్రీరామ్ భద్రయ్య ,మొగిలిచర్ల గ్రామానికి చెందిన మండ ఈశ్వర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్స్ బొట్టు కమలాకర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజులఆధ్వర్యంలో సేకరించిన 30 వేల రూపాయలను లెంకల స్వర్ణలత పెద్ద కూతురు లెంకల రష్మిత పేరు మీద సుకన్య సమృద్ధి అకౌంట్లో సంబంధించిన పాస్ బుక్ ను శుక్రవారం పెఠిక కుల ఆధ్వర్యంలో లెంకల స్వర్ణలత కుటుంబ సభ్యులకు భర్త లెంకల లక్ష్మణ్ కు అందజేశారు.ఈ కార్యక్రమానికి అన్ని విధాలుగా ఆర్థికంగా సహాయ అందించిన తెలంగాణ రాష్ట్ర పెఠిక కుల బంధువులకు బాధి తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ భద్రయ్య , మండ ఈశ్వర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్స్ బొట్టు కమలాకర్ మరియు కన్నె రాజు (స్విమ్మర్ రాజు,బొట్టు వినయ్, ముక్కెర సతీష్ , వనపర్తి రాజు, సదానందం, శ్రీనివాస్ ,వీరేందర్ ,సతీష్ ,పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే

కూకట్పల్లి, నేటిధాత్రి:ఈ రోజు ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ ఆధ్వ ర్యంలో టి.ఆర్.ఎస్ పార్టీ ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్,డివిజన్ కమిటీ తో పాటు అనుబంధ కమిటీల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు .టిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషిచేస్తామని కమిట సభ్యులు,కార్యకర్తల పేరుకొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు హాజరయ్యా రు.అనంతరం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో దాదాపు 90 శాతం అభిరుద్ధి పనులు చేసాము మిగిలిన 10 శాతం పనులు కూడా వేళైనత త్వరగా చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ యార్డ్ చైర్మన్ నరేందర్ గౌడ్,సదరన్ రైల్వే బోర్డు మెంబెర్ కర్రే జంగయ్య,మాజీ కౌన్సిలర్ కర్రే లావణ్య,నియోజకవర్గ అధ్యక్షులు ఇజాజ్,డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్,డివిజన్ జనరల్ సెక్రటరీ హరినాథ్,మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్,బల్వంత్ రెడ్డి,,డివిజన్ మహిళా అధ్యక్షురాలు లలిత,అనుబంధ కమిటీ సభ్యులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్‌కి కృషి చేయాలి

నేటి ధాత్రి. బేల జిల్లా :కలెక్టర్ మరియు ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న గారి ఆదేశాల మేరకు బేల మండలంలో 100% వ్యాక్సినేషన్ కృషి చేయాలని ప్రత్యేక అధికారి ఈ డి శంకర్ గారు తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని పలు పంచాయతీ లను.సనదర్శించడం. జరిగింది. ఇంటి ఇంటికి వెళ్లి వాకసినేషన్ గురించి ప్రజలకు అవగాహనా కల్పించి.100. శాతం పూర్తి చేసేలా పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో. ప్రత్తెకాధికారి. శంకర్. ఎంపీడీఓ. భగత్ రవీందర్. ఎంపీవో సమీర్ అహ్మద్. మండల్ సర్పంచ్ అధ్యక్షుడు. ఇంద్రశేఖర్. మాన్యర్పార్ సర్పంచ్. తేజరావు. పంచాయతీ సెక్రటరీ లు. ప్రజలు పాల్గొన్నారు.

కోనాపురంలో దోమల మందు పిచికారి

చెన్నారావుపేట–నేటిధాత్రి: మండలంలోని కోనాపురం గ్రామంలో శుక్రవారం దోమల మందుపిచికారి చేయడం జరిగింది ఇటీవలే గ్రామంలో డెంగ్యూ కేసులు నమోదు కావడంతో జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఉషారాణి ఆధ్వ ర్యంలో స్ప్రే నిర్వహించారు ఇందు లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట సబ్ యూనిట్ మలేరియా అధికారి నంద హాజరై ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ఇంటి చుట్టుపక్కల చెత్త చెదారం లేకుండా చూసుకోవాలి జ్వరం వచ్చిన వెంటనే టెస్టులు చేసుకోవాలి అని గ్రామస్తులకు సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత సారంగం హెల్త్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి బ్లీడింగ్ చెక్కర్లు రామచంద్రు బద్రు తదితరులు పాల్గొన్నారు

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కొండా దంపతులు

వరంగల్,గీసుకొండ, నేటిధాత్రి :శాసన సభ ఎన్నికల్లో గ్రామస్తులకు ఇచ్చిన మాటను మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్సీ కొండా సురేఖ మురళి దంపతులు నిలబెట్టుకున్నారు.మండలంలో నంద నాయక్ తండా గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన సందర్భంగా గతంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 1 లక్ష రూపాయలు కొండా మురళి సురేఖ దంపతులు గీసుగొండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రడం భరత్,మండల ప్రధాన కార్యదర్శి సాయిలి ప్రభాకర్ ల ద్వారా నంద నాయక్ తండా గ్రామ ప్రజలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ హనుమూ, సర్పంచ్ అమ్మి పంతులు, రవీందర్, బాలాజీ, సొసైటీ డైరెక్టర్ నిమ్మ, అడ్వకేట్ శ్రీనివాస్, సర్పంచ్ గోపి రాఘవేంద్ర,గ్రామ కోఆప్షన్ సభ్యులు బానోతు రమేష్, శ్రవణ్, ఉదయ్, రమేష్, రాజు గ్రామస్థులు పాల్గొన్నారు.

www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
నేటిధాత్రి

జర్నలిస్టులకు ఆహ్వానం

నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు

కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

నేటిధాత్రి ®

అగ్రవర్గ రాజకీయ పార్టీ నాయకులు ఖబడ్దార్ ఎస్సీ వర్గీకరణ జోలికొస్తే ఊరుకోం

➤మాల బేరి రాష్ట్ర కోఆర్డినేటర్ పీక కిరణ్

కాటారం, నేటిధాత్రి: తెలంగాణ శాసన సభలో జీరో అవర్లో బిజెపి పార్టీకి చెందిన దుబ్బాక శాసన సభ్యులైన రఘునందన్ రావు ఎస్సీల వర్గీకరణ ఏమైందని ప్రశ్నించి పట్టు పట్టడం మాల, మాల ఉప కులాల మనోభావాల్ని దెబ్బ తీశాయని తెలంగాణ మాల భేరీ రాష్ట్ర కో ఆర్డినేటర్ పీక కిరణ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో శుక్రవారం కిరణ్ విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎస్సి వర్గీకరణ చెల్లదని భారత అత్యున్నత న్యాయస్థానమైన గౌరవ సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు వారికీ తెలియదా? అని పీకే కిరణ్ ప్రశ్నించారు. ఎస్సీల వర్గీకరణ అనేది జాతీయ సమస్య అని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, జాతీయ ఎస్సి కమిషన్ ఎస్సి వర్గీకరణను పలుమార్లు తిరస్కరించాయని, ఉష మెహ్రా కమిషన్ సైతం వర్గీకరణ చేయాలనీ ఎక్కడ చెప్పలేదని ఈ విషయాలన్నీ బీజేపీ శాసన సభ్యులకు తెలియదా ? భారత ప్రధాన మంత్రి సైతం పార్లమెంటు సాక్షిగా ఎస్సీల వర్గీకరణకు మెజార్టీ రాష్ట్రాలు ఒప్పుకోవడం లేదని, ఎస్సీల వర్గీకరణ సాధ్యపడదని పార్లమెంటులో ప్రకటించిన ఈ విషయాలన్నీ బీజేపీ శాసన సభ్యులకు తెలియదా? అని మాలభేరి రాష్ట్ర కోఆర్డి నేటర్ కిరణ్ ఆరోపించారు. ఈ నెల చివర్లో జరగబోయే హుజురాబాద్ ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి అయిన ఈటల రాజేందర్ ను మాలలు అంద రూ కలిసి కూడా ఓడ కొడతామని హెచ్చరించారు. వర్గీకరణకు వ్యతిరేకం గా ఏ రాజకీయ పార్టీ నిర్ణయం తీసుకుంటే దానికి మాలలు అందరం మద్దతి స్తామని తెలియజేశాం. బీజేపీ, ఆర్ఎస్ఎస్ దళితుల్ని విభజించు పాలించు అనే కుట్రతో దేశంలో దళితుల మధ్య చీలికలు తెచ్చి రాజ్యాధికారానికి దూరంగా ఉంచాలని కుట్ర పన్నారని, బీజేపీ వచ్చాక దేశంలో దళితుల పైన మానసిక, భౌతిక, శారీరక దాడులు ఎక్కువయ్యాయని కిరణ్ పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ఆవిర్భావంతోనే ఈ సమస్య సమసిపోయిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటె ఎస్సీలలో అత్యంత వెనకబడి ఉన్న ఉపకులాలకు పైకి తీసుకురావడానికి గౌరవ సుప్రీంకోర్టు చెప్పినట్లు చర్యలు చేపట్టాలని కిరణ్ డిమాండ్ చేశారు. తెలంగాణాలో మాలల కంటే మాదిగలు వారి జనాభా కంటే ఎక్కువ ప్రయోజనాలు పొందుతున్నారని ఉష మెహ్రా కమిషన్ తెలిపిందని, స్వార్థ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దళితుల్ని విభజించి పాలించవద్దని,కాలం చెల్లిన ఎస్సీల వర్గీకరణను మర్చిపోవాలని కిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల భేరి నాయకులు జనగామ కృష్ణమూర్తి,గోల్కొండ వెంకటస్వామి, మెరుగు నరసింహస్వామి,దానరి రమేష్. మన్నె కర్ణాకర్,లింగమల్ల సదవలిరావు పాల్గొనడం జరిగింది.

యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

పర్వతగిరి, నేటిధాత్రి: వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలలోని పలు గ్రామాల్లో యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తమ బంగారు భవిష్యత్తు పై దృష్టి సారించాలని పర్వతగిరి సిఐ విశ్వేశ్వర్ అన్నారు. వరంగల్ సిపి తరుణ్ జోషి అదేశాలమేరకు మండలంలోని పలు గ్రామాల్లోని యువకులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సిఐ విశ్వేశ్వర్ కోరారు. యువకులు, మైనర్లు గంజాయి మత్తుకు దూరంగా ఉండాలని యువత చేడు మార్గాల వైపు వెల్లకూడదని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ సైబర్ క్రైం, సీసీటీవీ, ట్రాఫిక్ సమస్యలపై అవగాహన కల్పించారు. యువతకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ చెడు మార్గంలో ప్రయాణించకుండా చూస్తూ బంగారు భవిష్యత్తుకు భాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రాజు, యాకేందర్ లు పాల్గొన్నారు.

నాయకులను సన్మానించిన జిల్లా అధ్యక్షుడు

భూపాలపల్లి, నేటిధాత్రి: భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కన్నం యుగదీశ్వర్ ఆధ్వర్యంలో 36 రోజుల పాటు జరిగిన ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొన్న జిల్లా బిజెపి యువ సైనికులు జిల్లా మీడియా సెల్ కన్వీనర్ పోశాల రాజు, బీజేవైఎం రాష్ట్ర కళాశాల కన్వీనర్ సయ్యద్ గాలిబ్, కాటారం మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, భూపాల్ పల్లి రూరల్ మండలం బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పెద్దవేణి కిరణ్ శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు చాడ రఘునా థ్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ,సెన్సార్ బోర్డు నెంబరు ముత్యాల శ్యామ్ గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి ఉనుకొండ రామకృష్ణ పటేల్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు ఓరుగంటి భగవాన్ ,పాగె రంజిత్ జిల్లా పార్టీ ఫుల్ టైమర్ అనగంటి విష్ణు కాంత్, మంద రాజేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీలో చేరిన టీఆర్ఎస్ నాయకులు

శాయంపేట, నేటిధాత్రి: శాయం పేట మండలంలో శుక్రవారం టిఆర్ఎస్, వివిధ పార్టీల నాయకు లు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి స్వాగతించారు. శాయంపేట మండలంలోని మందారపేట ఉపసర్పంచ్ కుక్కల బిక్షపతి ఆధ్వర్య ంలో టిఆర్ఎస్ వివిధ పార్టీలు యువజన సంఘాలకు చెందిన నాయకులు కార్యకర్తలు, మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గండ్ర సత్యనారాయణ రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతల భాస్కర్, సీనియర్ నాయకులు దుబాసి కృష్ణమూర్తి, రవి, రమేష్ మండల నాయకులు కార్యకర్తలు పాలుగోనారు.

బతుకమ్మ పండుగ కానుక అందజేస్తున్న కార్పొరేటర్

కూకట్పల్లి, నేటిధాత్రి: వివేకానంద నగర్ డివిజన్ లోని పిజెఆర్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ కానుకగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను లబ్ధిదారులకు అందజేస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ,మంత్రి కేటీఆర్, ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలతో కేవలం దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ఆదర్శంగా నిలుస్తుందని అలాగే తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత ప్రతి పండుగకి వారి వారి సంప్రదాయాలకు అనుగుణంగా వారికి కానుకలు ఇవ్వడం జరుగుతుందని ఈ నేపథ్యంలోనే బతుకమ్మ పండుగకు ప్రతి సంవత్సరం ఆడపడుచులకు చీరల పంపిణీ చేస్తున్నా మని ఈ చీరలు కూడా కులమతాలకు అతీతంగా అందరికీ అందిస్తున్న ముఖ్య మంత్రి కేసీఆర్కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి ,హరినాథ్, ఆంజనేయు లు,శ్రావణి రెడ్డి, బాబు ఆర్.పి లు నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు దర్శనం

మల్హర్, నేటిధాత్రి: మండలంలోని వల్లెంకుంట గ్రామంలోని ప్రసిద్ధ జంబుద్వీప శక్తిపీఠపాలిత శ్రీత్రిశక్తి పీఠ దేవస్థానంలో దసరా శరన్నవ రాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రెండవ రోజున అమ్మవారు త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు గడ్డం సతీష్ భవాని వేద మంత్రోచ్చారణల మధ్య కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జంబూ ద్వీప శక్తిపీఠపాలిత శ్రీత్రిశక్తి పీఠ ప్రధాన అర్చకులు గడ్డం సతీష్ భవాని మాట్లాడుతూ మనస్సు, బుద్ధి, చిత్తం త్రిపురసుందరీ దేవి ఆధీనంలో ఉంటాయన్నారు. అభయహస్త ముద్రతో ఉండే ఈ తల్లి అనుగ్రహం కోసం ఉపాసకులు బాలార్చన చేస్తారు. అమ్మవారికి ఆకుపచ్చ, ఎరుపు, పసుపు రంగు చీరలు కట్టి పాయసం, గారెలను నైవేద్యంగా నివేదిస్తారన్నారు. త్రిపుర సుందరీదేవిని దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుందని శ్రీత్రిశక్తి పీఠ ప్రధాన అర్చకులు గడ్డం సతీష్ భవాని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం సంపత్, గడ్డం నాగమణి, గడ్డం శ్రీనివాస్, బోడ రాజయ్య, నంది బాపు, గడ్డం తేజ, గడ్డం రఘురామ్, గడ్డం శేఖర్, గడ్డం ఆదర్శ్, కొండ శ్రావణ్, మండల రామ్, నార నరేందర్, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బీమా డబ్బులు 60 వెలు అందజేత

చెన్నారావుపేట-నేటిధాత్రి: శ్రమశక్తి పొదుపు సంఘం సభ్యుడైన చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన తడుక స్వామి ఇటీవలే అనారోగ్యంతో మరణించడం జరిగింది. అతని కుటుంబ సభ్యులకు సీడీఎఫ్ హనుమకొండ ,భారతీయ పొదుపు సమితి సహకారంతో, సంఘం అధ్యక్షుడు ముత్యం సాంబయ్య చేతుల మీదుగా సామూహిక భీమా 60000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ఎడ్ల రమేష్ ,దొనికెల వీరయ్య ,పులి రమేష్,జెట్టబోయిన వీరభద్రయ్య,సంకేశి రంజిత్ గణకుడు, బోనగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఎన్నిక

చెన్నారావుపేట-నేటిధాత్రి: మండల కేంద్రానికి చెందిన గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా లక్క రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అలాగే గ్రామ పార్టీ ఉపాధ్యక్షులుగా లక్క కుమారస్వామి ని ఐసీసీసీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా లక్క రాజు , కుమారస్వామి మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ,మా ఎన్నికకు సహకరించిన భూక్య గోపాల్ నాయక్ గారికి మొగిలి వెంకట్ రెడ్డి గారికి మంద యాకయ్య గౌడ్ గారికి గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సయ్య గారికి కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో బొంత సారయ్య యూవనాయకుడు నన్నెబొయిన రమేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్ గ్రామ ఉపాధ్యక్షులు లక్క కుమారస్వామి హంస విజేందర్ వీరేంద్రనాథ్ విజయ్ వీరభద్రయ్య గుంజే రమేష్ బొంత సురేష్ ఎల్లగౌడ్ అశోక్ పాల్గొన్నారు.

నాగతేజస్వినికి గోల్డ్ మెడల్

శాయంపేట, నేటిధాత్రి: ఆహార నిల్వలు ఉత్పత్తి, ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన బాల్నే నాగతేజస్విని. హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రానికి చెందిన బాల్నే కవితతిలక్ బాబు దంపతుల కుమార్తె బాల్నే బాల్నే నాగ తేజస్విని ఉస్మానియా యూనివర్సిటీలో 2017-21 బీటెక్ లో ఫుడ్ ప్రాసెస్ టెక్నాలజీ విభాగంలో అత్యుత్త మ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది. హైదరా బాదులోని ఉస్మానియా యూనివర్సిటీ సెమినార్ హాల్ లో శుక్రవారం గ్రాడ్యు యేట్ అవార్డ్ ప్రధానం వేడుకలు నిర్వహించగా, ఓయు వైస్ చాన్సల ర్ ప్రొఫె సర్ డి. రవీందర్, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారా యణ, బివోజి చైర్మన్ ప్రొఫెసర్ ఎస్. సత్యపాల్, ప్రిన్సిపల్ వి. వెంకటబసవరావు ముఖ్య అతిథులుగా పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్, ర్యాంక్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఫుడ్ ప్రాసెస్ టెక్నాలజీ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన నాగ తేజస్వినిని స్థానిక ప్రజా ప్రతినిధులు, పలువురు ప్రముఖులు గ్రామస్తులు అభినందించారు.

చీరలు పంపిణీ చేసిన సర్పంచ్

నడికూడ, నేటిధాత్రి: మండలంలోని ధర్మారం గ్రామంలో బతుకమ్మ చీరాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోల్కొండ ఉమా సదానందం, ఎంపిపి అనసూయ రవీందర్, జెడ్పిటిసి సుమలత కర్ణాకర్, మరియు ఉప సర్పంచ్ తిరుపతి ,మరియు వార్డు సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు బాసిక రమేష్ , రైతు సమన్వయ కోఆర్డినేటర్ గడల కుమార స్వామి , పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

మాజీ స్పీకర్‌కు ఘనస్వాగతం

డెస్క్, నేటిధాత్రి: కాలజ్ఞానం రచించిన పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి, బ్రహ్మంగారి మఠంలో నిర్వహించనున్న పలు కార్య క్రమంలో హాజరవడానికి వెళ్లిన తెలంగాణ తొలి శాసనసభాపతి, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూ దనాచారికి ఘనస్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్ఆర్ కడవ జిల్లా బద్వేల్ చేరుకున్న మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారికి స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, విశ్వబ్రాహ్మణ ప్రముఖులు పూలమాలలు శాలువాతో సత్కరించి ఘనస్వాగతం పలికారు.

మృతుడి కుటుంబానికి చేయూత

వేలేరు, నేటిధాత్రి: మండలంలోని చింతల తండా గ్రామానికి చెందిన మాలోతూ రాజు ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మా లోతు రాజు సునీత దంపతులు బాధిత కుటుంబానికి చేయూత ను అందించారు. శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను పరమర్శించారు అనంతరం 25 కిలోల బియ్యాన్ని అందించి అండగా ఉంటామని భరోసాను కల్పించారు. కార్యక్రమంలో సాంబయ్య,రమేష్,రవి, జగ్మల్,మల్లేష్, తిరుపతి,రాజమ్మ,వీరన్న,రవీందర్‌లు పాల్గొన్నారు.

నూతన కిరాణా షాప్ ప్రారంభోత్సవం

నెక్కొండ, నేటిధాత్రి: మండలంలోని అలంఖానిపేట గ్రామంలో కోలా సారంగపాణి నూతనంగా కిరానా షాప్‌ను ఏర్పాటు చేయగా కిరాణా షాపు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతి థిగా నెక్కొండ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కర్పూరపు శ్రీనివాస్ హాజరై నూతన కిరణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అలంఖానిపేట ఉపసర్పంచ్ గుంటుక నర్సయ్య, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్య క్షుడు చీకటి శ్రీనివాస్, యువకులు, టిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే నా దేవుళ్ళు- ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్పల్లి, నేటిధాత్రి: శుక్రవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుఅధ్వర్యంలో బోయినపల్లి బాలానగర్ డివిజన్ నూతన అనుబ ంధ కమిటీల సభ్యుల తో సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన అనుబంధ కమిటీల సభ్యులచే ప్రమాణ స్వీకా రం చేయిం చారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ బోయినపల్లి డివి జన్‌లో దాదాపు అన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయని ముఖ్యంగా ఒకప్పుడు హస్మత్ పేట చెరువు లో విపరీతమైన కాలుష్యంతో నిండి దోమలతో ప్రజలు ఇబ్బంది పడేవా రని ప్రజలు పడుతున్న ఈ దుస్థితి చూసి మనసు చలించి వెంటనే మం త్రి కేటీఆర్ దగ్గరికి వెళ్ళి 24 కోట్లు కేటాయించి చెరువును సుందరికరిస్తు న్నమని అన్నారు. అలాగే రోడ్లు డ్రైనేజీ మురుగుకల్వా అన్ని మతాల వారి శ్మశాన వాటిక నిర్మాణాలు పనులు దాదాపు 90 శాతం వరకు పూర్తి అయ్యాయని అన్నారు. ప్రతిపక్షాలకు అభివృద్ధి మీద దృష్టి లేదు అని కేవలం కులాలు, మతాలు మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారు తప్ప వారికి మరో ప్రత్యామ్నాయం కనబడటం లేదని అన్నారు. వారు ఎన్ని మత విద్వేషాలు రెచ్చగొట్టిన మనమంతా కలిసి ఉండా లని అన్ని మతాలూ కులాలూ ఒకటే అన్న భావన టిఆర్ఎస్ పార్టీలో గట్టిగా వినిపిస్తామని పిలుపునిచ్చారు. అలాగే బాల నగర్ డివిజన్లో దశాబ్దాలుగా పరిష్కారం కాని ఎన్నో సమస్యలు పరిష్కారమ వుతాయని అందుకు ఉదాహరణ 400 కోట్ల రూపాయలతో నిర్మించిన ఆరు లైన్ల ఫ్లైఓవర్ అని అంతే కాకుండా ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమా లతో రోడ్లు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాలతో ఆరేళ్ల కాలంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసి చూపించామని ఇది చేతల ప్రభుత్వం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు మద్దం నర్సింహం యాదవ్, ఆవుల రవీంద్ర రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎన్నిక

భూపాలపల్లి, నేటిధాత్రి: టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు భూపాలపల్లి జయశంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రకాశ్ రెడ్డి భూపాల పల్లి నియోజకవర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు ఆదేశంతో రేగొండ మండలంలోని జూబ్లీనగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రేగొండ మండల అధ్యక్షులు ఇప్ప కాయల నరసయ్య కాంగ్రెన్ గ్రామ కమిటీని నియమించడం జరిగింది గ్రామ కమిటీ అధ్యక్షులు చల్ల రవీందర్ రెడ్డి ఉపాధ్య క్షులుగ పల్నాటి శ్రీను ప్రధాన కార్యదర్శిగా బాణాల రమేష్ కార్యదర్శిగా చల్ల రాజిరెడ్డి కోశాధికారిగా గూడ తిరుపతి అలాగే యూత్ కమిటీ అధ్యక్షులుగా దాన బోయిన రాజు ఉపాధ్యక్షులుగా సాంబరాజు సాయి కిరణ్ ప్రధాన కార్యద ర్శిగా బత్తుల రఘు కార్యదర్శిగ చిరంజీవి శివ కుమార్ కోశాధి కారి ప్రకాష్ అలాగే బీసీ సెల్ అధ్యక్షులు శనిగరపు రమేష్ ఉపాధ్యక్షులుగా శెట్టి శంకర్ పొన్నాల మల్లయ్య ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి దేవేందర్ కార్యదర్శిగా శిల్వారు దేవేందర్ అలాగే సత్తెన్న యువసేన అధ్యక్షులుగా పరుష తరుణ్ ఉపాధ్యక్షులుగా చిలుకూరి రాకేష్ రాజు ప్రధాన కార్యదర్శిగా సరి గొప్ప సునీల్ కార్యదర్శిగా దూత శివకుమార్ కోశాధికారిగా కాబట్టి పవన్ కళ్యాణ్ కార్యవర్గ సభ్యులుగా సూర్య బోయిన రవి తరిగొప్పుల సదయ్య మునగాల జగన్ రావు నీరటి శ్రీను గండ్ర సుధాకర్ రావు భక్తుల లింగయ్య నరహరిశెట్టి శ్రీకాంత్ బుచ్చిరెడ్డి కడెం రాజయ్య గొప్పు అనిల్ బాలాజీ వరికోల్ అవినాష్ ప్రభాస్ శనిగరపు రుషికేష్ బావు ఐలయ్య సుంకరి కనకయ్య చీకట్ల చందు పరిచయ విష్ణు నల్గొండ కోటి రవి ప్రసాద్ ప్రభాస్ సురబోయినరవి, తదితరులు ఉన్నారు ఈనాటి కార్యక్రమంలో మండల నాయకులు గుంటోజ్ కిష్టయ్య ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు మేకల రవికుమార్ మండల కార్యదర్శి ఇ బానోతు రవీందర్ మండల నాయకులు మేకల బిక్షపతి మాజీ సర్పంచ్ జూబ్లీనగర్ జంగిడి సుధాకర్ మునగాల పాపారావు కాబట్టి రాజు రేగొండ గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లేపల్లి చంద్రమౌళి మైసా సంజీవ్ మండల నాయకులు రెంటాల సదానందం కొలిపాక సాంబయ్య ఏనుగు రవీందర్, కాశీ శెట్టి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, WarangalUrban 506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999